**తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘము**

1 వ అంతస్తు, DTCP భవనము, AC గార్డ్స్, హైద్రాబాద్ – 500 004.

**అధికారిక ప్రకటన**

**నెం.660/తె.రా.ఎ.సం.-పం.రాజ్/2023-1,** **తేదీ:29.09.2025**

భారత రాజ్యాంగములోని ఆర్టికల్ 243K ద్వారా మరియు 2018, తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టంలోని సెక్షన్ 14 లోని సబ్-సెక్షన్ (2), సెక్షన్ 15 లోని సబ్-సెక్షన్ (2), సెక్షన్197, సెక్షన్ 198 ద్వారా సంక్రమించబడిన అధికారములకు అనుగుణముగా, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘము, 2018 వ సంవత్సరపు తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం లోని షెడ్యూల్-VIII లో గల -

(i) ఇప్పటికే నిర్ణీత కాల పరిమితి ముగిసినటువంటి గ్రామ పంచాయితీలలో (గౌరవ న్యాయస్థానాల ఉత్తర్వుల ప్రకారం ములుగు జిల్లా మంగపేట మండలములోని (25) గ్రామపంచాయతీలు మరియు కరీంనగర్ జిల్లా వి. సైదాపూర్ మండలములోని కుర్మపల్లి మరియు రామచంద్రాపురం గ్రామ పంచాయతీలు మినహా); మరియు ఏదేని కారణాల వలన ఇప్పటి వరకు ఎన్నికలు నిర్వహించబడని గ్రామ పంచాయతీలలో; మరియు

(ii) కొత్తగా ఏర్పాటు చేయబడిన గ్రామ పంచాయితీలలో;

సర్పంచ్ మరియు వార్డు మెంబర్లను ఎన్నుకొనవలసినదిగా ఆయా గ్రామ పంచాయతీలలో నమోదైన ఓటర్లను ఇందుమూలముగా కోరుచున్నది. సదరు ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఎన్నికల కార్యక్రమ వివరాలు అనుబంధం –I లో ప్రకటించనైనది.

ప్రతి జిల్లాలో రెవెన్యు డివిజన్ వారీగా మరియు మూడు విడతలలో ఎన్నికలు నిర్వహించబడు మండలములు, వాటి గ్రామ పంచాయతీలు మరియు అందులోని వార్డుల సంఖ్య వివరాలను అనుబంధము – II లో ప్రకటించనైనది.

**సం/- ఐ. రాణి కుముదిని**
**రాష్ట్ర ఎన్నికల కమీషనర్**
**తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం**

//ధృవీకరించనైనది//

కార్యదర్శి (పూ.అ.భా)

29/9/2025

**అనుబంధం –I**

**గ్రామపంచాయతీలకు 2వ సాధారణ ఎన్నికలు, 2025 – ఎన్నికల వివరములు**

**(తెలంగాణా రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటన నెం.660/TGSEC-PR/2023-1, తేది.29.09.2025)**

| క్రమ. సం. | ఎన్నికల కార్యక్రమము | మొదటి విడత | రెండవ విడత | మూడవ విడత |
|---|---|---|---|---|
| 1 | (ఎ) రిటర్నింగు అధికారిచే ఎన్నికల నిర్వహణ నియమావళి (5) వ నియమము ప్రకారం ఎన్నికల నోటీసును జారీ చేయవలసిన తేదీ | 17.10.2025(శుక్రవారము) (ఉ.10.30 గం. నుండిసా.5:00 గం. ల వరకు నామినేషన్లను దాఖలు చేయవచ్చును) | 21.10.2025(మంగళవారము) (ఉ.10.30 గం. నుండిసా.5:00 గం. ల వరకు నామినేషన్లను దాఖలు చేయవచ్చును) | 25.10.2025 (శనివారము) (ఉ.10.30 గం. నుండిసా.5:00 గం. ల వరకు నామినేషన్లను దాఖలు చేయవచ్చును) |
| | (బి) రిటర్నింగు అధికారిచే వార్డు వారీ గ్రామపంచాయతీ ఓటర్ల జాబితా ప్రదర్శించవలసిన తేదీ | 17.10.2025(శుక్రవారము) | 21.10.2025(మంగళవారము) | 25.10.2025(శనివారము) |
| 2 | నామినేషన్లను దాఖలు చేయుటకు ఆఖరి తేదీ | 19.10.2025(ఆదివారము) (సా: 5:00 గం.లవరకు) | 23.10.2025(గురువారము) (సా: 5:00 గం.లవరకు) | 27.10.2025(సోమవారము) (సా: 5:00 గం.లవరకు) |
| 3 | నామినేషన్ల పరిశీలన | 20.10.2025(సోమవారము) (సా: 5:00 గం.లవరకు) | 24.10.2025(శుక్రవారము) (సా: 5:00 గం.లవరకు) | 28.10.2025(మంగళవారము) (సా: 5:00 గం.లవరకు) |
| 4 | చెల్లుబాటైన నామినేటెడ్ అభ్యర్థుల జాబితా | 20.10.2025(సోమవారము) (సా: 5:00 గం.లతర్వాత) | 24.10.2025(శుక్రవారము) (సా: 5:00 గం.లతర్వాత) | 28.10.2025(మంగళవారము) (సా: 5:00 గం.లతర్వాత) |
| 5 | అప్పీళ్ళకు చివరి తేదీ | 21.10.2025(మంగళవారము) (సా: 5:00 గం.లవరకు.) | 25.10.2025(శనివారము) (సా: 5:00 గం.లవరకు.) | 29.10.2025(బుధవారము) (సా: 5:00 గం.లవరకు.) |
| 6 | అప్పీళ్ళ పరిష్కరణకు చివరి తేదీ | 22.10.2025(బుధవారము) (సా: 5:00 గం.లలోపు) | 26.10.2025(ఆదివారము) (సా: 5:00 గం.లలోపు) | 30.10.2025(గురువారము) (సా: 5:00 గం.లలోపు) |
| 7 | అభ్యర్ధిత్వము ఉపసంహారణకు చివరి తేదీ | 23.10.2025(గురువారము) (మ: 3:00 గం.లలోపు) | 27.10.2025(సోమవారము) (మ: 3:00 గం.లలోపు) | 31.10.2025(శుక్రవారము) (మ: 3:00 గం.లలోపు) |
| 8 | పోటీచేయు అభ్యర్ధుల జాబితా ప్రచురణ | 23.10.2025(గురువారము) (మ: 3:00 | 27.10.2025(సోమవారము) | 31.10.2025(శుక్రవారము) |

| | | | | |
|---|---|---|---|---|
| | చేయు తేదీ | గం.లతర్వాత) | (మ: 3:00 గం.లతర్వాత) | (మ: 3:00 గం.లతర్వాత) |
| 9 | పోలింగు నిర్వహించబడు తేదీ | 31.10.2025(శుక్రవారము) (ఉ: 7:00 గం.లనుండిమ: 1:00 గం.లవరకు) | 04.11.2025(మంగళవారము) (ఉ: 7:00 గం.లనుండిమ: 1:00 గం.లవరకు) | 08.11.2025(శనివారము) (ఉ: 7:00 గం.లనుండిమ: 1:00 గం.లవరకు) |
| 10 | ఓట్ల లెక్కింపు జరుపు తేదీ | 31.10.2025(శుక్రవారము) (మ: 2:00 గం.లనుండి) | 04.11.2025(మంగళవారము) (మ: 2:00 గం.లనుండి) | 08.11.2025(శనివారము) (మ: 2:00 గం.లనుండి) |
| 11 | ఫలితాల ప్రకటన చేయు తేదీ | ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తి అయిన వెంటనే అదే రోజు ఫలితాలను ప్రకటించవలసి ఉంటుంది | ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తి అయిన వెంటనే అదే రోజు ఫలితాలను ప్రకటించవలసి ఉంటుంది | ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తి అయిన వెంటనే అదే రోజు ఫలితాలను ప్రకటించవలసి ఉంటుంది |
| 12 | (ఎ) 2018, తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 15 (10) విభాగము ప్రకారము ఉపసర్పంచ్ ఎన్నికను నిర్వహించవలసిన తేదీ | అదే రోజు ఫలితాలను ప్రకటించిన వెంటనే ఉపసర్పంచ్ ఎన్నికను నిర్వహించవల్సి ఉంటుంది | అదే రోజు ఫలితాలను ప్రకటించిన వెంటనే ఉపసర్పంచ్ ఎన్నికను నిర్వహించవల్సి ఉంటుంది | అదే రోజు ఫలితాలను ప్రకటించిన వెంటనే ఉపసర్పంచ్ ఎన్నికను నిర్వహించవల్సి ఉంటుంది |
| | (బి) పైనపేర్కొన్నతేదీనఏదేనికారణమువలనఉపసర్పంచ్ఎన్నికజరగనట్లయితే, అట్టి గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వ సెలవు దినము అయినప్పటికినీ మరుసటి రోజు అట్టి ఎన్నికను నిర్వహించవలసి ఉంటుంది. | | | |

సం/- ఐ. రాణి కుముదిని
రాష్ట్ర ఎన్నికల కమీషనర్
తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం

//ధృవీకరించనైనది//

కార్యదర్శి (పూ.అ.భా)

29/9/2025